

# విఐటి-ఎపి స్కూల్ ఆఫ్ బిజినెస్, మాస్టర్ మైండ్స్‌తో ఒప్పందం

**మనతెలంగాణ/హైదరాబాద్** : వి.ఐ.టి ఎపి స్కూల్ ఆఫ్ బిజినెస్ (విఎస్‌బి), వి.ఐ.టి ఎపి విశ్వవిద్యాలయం, మాస్టర్‌మైండ్స్‌తో అవగాహన ఒప్పందం(ఎంఒయు) కుదుర్చుకుంది. ఈ మేరకు శనివారం అమరావతిలోని వి.ఐ.టిఎపి విశ్వవిద్యాలయంలో ఇరువర్గాలు ఎంఒయుపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా విఐటిఎపి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి మాట్లాడుతూ, ఈ సహకారంతో అధ్యాపకులకు, విద్యార్థులకు సిఐ ఇంటిగ్రేటెడ్ కరిక్యులమ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా బి.కాం కోర్సు ఉత్తీర్ణులయ్యే సరికి విద్యార్థి సిఎ ఫౌండేషన్, ఇంటర్ కూడా పూర్తి చేయగలరని అన్నారు. బి.కాం(ఫైనాన్స్) గ్రాడ్యుయేట్లకు అనేక రంగాలలో ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉదాహరణకు బ్యాంకులు, బిజినెస్ స్కూల్స్, క్రెడిట్ ఆర్గనైజేషన్స్, కన్సల్టెన్సీలు, ఎకనామిక్ కన్సల్టింగ్ ఉద్యోగాలు, ఇండియన్ సివిల్ సర్వీసెస్, హెల్త్ డిపార్ట్‌మెంట్స్, ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ, సెక్యూరిటీ పరిశ్రమ, పెట్టుబడులు, తనఖా ఏజెన్సీలు వంటి రంగాలలో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా ఈ రంగాలకే పరిమితం కాకుండా డిగ్రీ పూర్తయిన తర్వాత ఉన్నత విద్యను కొనసాగించవచ్చని లేదా ఛార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్, కంపెనీ సెక్రటరీషిప్ వంటి ఉద్యోగాలను ఎన్నోకోవచ్చని పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బి.కాం(ఫైనాన్స్) కోర్సును రూపొందించామని, ఈ కోర్సు 6 సెమిస్టర్స్‌తో సిఏ సిలబస్ కూడా కలిగగి ఉంటుందని తెలిపారు. కొనసాగించాలనుకునే వారికి విఐటి, ఎపి విశ్వవిద్యాలయం చాలా అనువైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఆరు సెమిస్టర్లలో విస్తరించి ఉందని, సిఎ సిలబస్‌కు అనుకూలంగా ఉంటుందని చెప్పారు. మాస్టర్‌మైండ్స్ డైరెక్టర్ సిఎ ఎంఎస్‌ఎస్ ప్రకాష్ మాట్లాడుతూ, విఐటి, ఎపి, మాస్టర్ మైండ్స్ మధ్య భాగస్వామ్యం వాణిజ్య విద్యలో గేమ్ చేంజర్ అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ భాగస్వామ్యంతో పెద్ద సంఖ్యలో విఐటి, ఎపి విద్యార్థులు లబ్ధి పొందుతారని అన్నారు. బి.కాం, సిఎలను ఒకేసారి అభ్యసించడం ద్వారా వారి విలువైన సమయాన్ని ఆదా చయేసుకోగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఐటి,ఎపి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సిఎల్‌వి శివకుమార్,విఐటి, ఎపి స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ డాక్టర్ ఎస్.జయవేలు, బి.కాం(ఫైనాన్స్) ప్రోగ్రాం ఛైర్ డాక్టర్ రవీందర్ వాదపల్లి, మాస్టర్ మైండ్స్ సంస్థ ఛైర్మన్ మట్టుపల్లి శివప్రసాద్ పాల్గొన్నారు.

మన తెలంగాణ
Sat, 17 April 2021
https://epaper.manatelangana.news